


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 29 | 08-04-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



# విజయన్, మోడీ
# మంచి మిత్రులు

రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

3లో

:కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు.



కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు.



## రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

### తెలంగాణలో మా పార్టీ వారు చూసుకుంటారని ఎద్దేవా


తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు.



## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది.

2



## అంతర్జాతీయంగా అనిశ్చితి

ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

నష్టాలతో ప్రారంభం అయిన దేశీయ మార్కెట్లు


అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి.

2

## బెంగాల్‌పై కన్నేస్తే..
# పాక్ ముక్కలే

పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్

రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు.

2

## ఆరు గ్యారెంటీలు 900
# రోజులైనా ఏవీ

పరిగిలో భూములు లాక్కునే యత్నం

సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు

పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్

శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

2





## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా

రాష్ట్రాలకు సూచించిన కేంద్రం

వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది.

2



2

## అజాగ్రత్తగా డ్రైవ్ చేయవద్దు

ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

రోడ్ సేఫ్టీపై డిజిపి శివధర్ రెడ్డి

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా
# పనిచేయాలి

బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల

నాగర్ కర్నూలులో పిసిసి చీఫ్

తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు.



వార్త 2లో



## ఐపీఎల్ పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు

వార్త 2లో

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా

బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం

హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం

2



# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### కోడై కూస్తున్న అంతర్అజయాయ మీడియా

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా–ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా–ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మోజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.

## అంతర్జాతీయంగా అనిశ్చితి

### ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

### నష్టాలతో ప్రారంభం అయిన దేశీయ మార్కెట్లు

**ముంబయి, అక్షరకలం ప్రతినిధి**

అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ÷నాన్స్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.93గా ఉంది.

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

### ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా

### రాష్ట్రాలకు సూచించిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీని)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

## బెంగాల్‌పై కన్నేస్తే..పాక్ ముక్కలే

### పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్

### రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంరగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది.

### పరిగిలో భూములు లాక్కునే యత్నం


### సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు

### పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్

### శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్లీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని



సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## అజాగ్రత్తగా డ్రైవ్ చేయవద్దు

### ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### రోడ్ సేఫ్టీపై డిజిపి శివధర్ రెడ్డి

**ములుగు, అక్షరకలం ప్రతినిధి**

అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

## ఐపీఎల్ పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు

### బెట్టింగ్ యాప్ ఉచ్చులో పడకండి

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

:ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగి పోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఈ అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు. ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొ÷ళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఞాశి.సఞసతిప.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

### బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల

### నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్

**నాగర్ కర్నూల్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళు ,, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా

### ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు

### హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,**

పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విజయన్, మోడీ మంచి మిత్రులు

రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**తిరువనంతపురం, అక్షరకలం ప్రతినిధి**

:కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

## రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

తెలంగాణలో మా పార్టీ వారు చూసుకుంటారని ఎద్దేవా

**తిరువనంతపురం, అక్షరకలం ప్రతినిధి**

తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ' మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించాలి;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)

రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను ఆదేశించారు. మంగళవారం వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ డిఎం సివిల్ సప్లై, రైస్ మిల్లర్లందరితో, డిటి సివిల్ సప్లైతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2025-26 కోసం సిఎంఆర్ డెలివరీలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రబీ 2025-26 కోసం వరిని కేటాయించడానికి బ్యాంక్ గ్యారెంటీలు, ఒప్పందాలను సమర్పించాలని అలాగే మిగిలిపోయిన గోనె సంచులను వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సైదులు, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07;**

జిల్లాలోని లక్సెట్టిపేట్ లో గల పీఎంశ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల, కళాశాల లో నిర్వహించు వృత్తి విద్యా సమ్మర్ ఇంటర్న్ షిప్ - 2026 శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపల్ సిహెచ్ మంగ తెలిపారు. మంగళవారం విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్స్ ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మంగ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు




అనుగుణంగా, విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఈ శిక్షణ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్, వృతి విద్య శిక్షకుడు మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 126 కేంద్రాలు.. 595 మెట్రిక్ టన్నుల కొనుగోలు

## రబీ సేకరణపై కలెక్టర్ స్పష్టత సిద్ధంగా 8.65 లక్షల గన్నీ బ్యాగులు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 126 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కోటి 42 లక్షల రూపాయల విలువచేసే 595 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 రబీ సీజన్లో ఇప్పటివరకు 126 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, వాటిలో ఐకెపి కేంద్రాల కు 48వేల 750 టన్నుల దొడ్డు ధాన్యం, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా 89,705 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం,1480 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం వచ్చినట్లు తెలిపారు. అలాగే రైతు ఉత్పత్తి కేంద్రాలకు 180 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం వచ్చినట్లు అయన వెల్లడించారు. మొత్తం లక్ష 40,115 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో ఇప్పటివరకు 63 మంది రైతులకు చెందిన కోటి 42 లక్షల రూపాయల విలువచేసే 595 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రబి ధాన్యం సేకరణలో భాగంగా కొనుగోలు కేంద్రాలకు 865600 గన్ని బ్యాగులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జి చెన్నారంలో విద్యుత్ ఘాతానికి రెండు గేదెలు మృతి

--ఆవేదన వ్యక్తం చేసిన జిల్లపల్లి అంజయ్య



అక్షరకలం నల్గొండ

నల్గొండ మండలం జి. చెన్నార గ్రామంలో మంగళవారం ఉదయం సుమారుగా ఏడు గంటల సమయంలో జిల్లపల్లి అంజయ్య తండ్రి మల్లయ్య అను వారు రెండు పాడి గేదెలను పశుగ్రాసం కొరకు తమ చేనులోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా గేదెలు గ్రామపంచాయతీ కార్యాలయ అతి సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన ఉన్న గడ్డి మేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి లోనై అక్కడికక్కడే రెండు పాడి గేదలు మృతి చెందాయి. పాడి గేదెల రైతు అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా రెండు పాడి గేదెల విలువ రెండు లక్షల 50 వేల పైచిలుకు ఉంటుందని, ప్రభుత్వం తక్షణమే విచారించి సహాయం అందించాలని, ట్రాన్స్ఫార్మర్ పై నల్గొండ ఏఈ, ఏడి, ఈఈ పలుసార్లు రైతులు పలుసార్లు విజ్ఞప్తి చేయగా నిర్లక్ష్య వైఖరితో గతంలో ఒక పాడి గేదె, మేకలు విద్యుత్ ఘాతానికి గురైనాయి. ఇది మరువక ముందే రెండు పాడు గేదలు ట్రాన్స్ఫార్మ్ కు విద్యుత్ ఘాతానికి గురై మరణించాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటన పునరుద్ధం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

**న్యూఢిల్లీ,**

ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దీన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

9వ తేదీ నుంచి 29 వరకు అమలు

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

ఇండస్ట్రియ్ పార్క్ పేరుతో భూ దందా

బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం

హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,**

ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

-------- ------------------

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సహజ వాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# ప్రపంచ శాంతి కోసం "ట్రంప్" యుద్ధానికి బ్రేక్ వేయాలి

## అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా

## నల్లగొండలో శాంతి ర్యాలీ

**అక్షరకలం నల్లగొండ**




ప్రపంచ దేశాలపై ఆధిపత్యమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) నాయకులు డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దురాక్రమణ దాడులను ఖండిస్తూ ఏఐపీఎస్ఓ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో శాంతి ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి, అనంతుల శంకరయ్య, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం కేవలం ఇరాన్‌పైనే కాకుండా, గతంలో పాలస్తీనా, చిలీ, లిబియా వంటి దేశాలపై కూడా దాడులు చేసి అక్కడి నాయకులను హత్య చేసిన దారుణ చరిత్ర అమెరికాకు ఉందని పేర్కొన్నారు. యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్‌తో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల జీవితం దుర్భరంగా మారుతోందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ఈ దిశగా భారత ప్రధాని అమెరికాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేప నరేందర్ రెడ్డి, నేషనల్ షరీఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చీర పంకాజ్ యాదవ్, జమాల్ ఖాద్రి, సిపిఎం నాయకులు పి. నర్సి రెడ్డి, నల్పరాజు సైదులు, ఎంఐఎం నాయకులు రజియుద్దీన్, ముస్లిం మత పెద్ద మౌలానా యాసర్, పాదర్ అలెగ్జాండర్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపల మదన్ మోహన్, రేఖల భద్రాద్రి, పబ్బు వీరస్వామి, ముంతాజ్ అలీ సంఘీభావం తెలిపారు. శాంతి సంఘం నాయకులు పసల శౌరయ్య, కట్ట అనంత రెడ్డి, బుక్క ఈశ్వరయ్య, ముళ్ల ముత్యాలు, పి. బ్రహ్మచారి, సి. హెచ్. సుధాకర్ రెడ్డి, ఇదురు సాగర్, లెనిన్, కర్నాటి వెంకటేష్,నిమ్మల భీమర్జున్ రెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ సేన కోటకొండ విగ్రహ నిర్మాణానికై భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ వారి విరాళం

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్, 07)**



భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,నిస్వార్ధానికి నిలువెత్తు రూపం, సమాజ సేవయే ధ్యేయంగా ముందుకు సాగుతున్న శ్రీ పిల్లికండ్ల రామకృష్ణ ( పెరపళ్ళ) కోటకొండ గ్రామానికి బుధవారం వచ్చి విగ్రహ నిర్మాణ పనులని పరిశీలించి , వేగంగా పూర్తికావాలని కోరుకుంటూ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ విగ్రహ నిర్మాణానికి తమ వంతు సహకారంగా వారి తల్లి దండ్రులు పిల్లికండ్ల జయశ్రీ వెంకట్రాములు చేతులమీదుగా 151116/- ( ఒక లక్ష యాభై ఒక్క వేయి ఒక వంద పదహారు రూపాయలు) విరాళాన్ని అందిచడం జరిగింది ... చిన్నప్పటి నుంచే స్వయం సేవక్ గా , హిందూ ధర్మ పరిరక్షకుడై ఎన్నెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూనే తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలుపుతూ వస్తున్నారు రామకృష్ణ గుడి - బడి బాగుంటే ఊరు బాగుంటుంది , వ్యక్తి - సమాజ నిర్మాణం మెరుగవుతుంది అనే ఆలోచన, నమ్మకంతో , హిందూ ధర్మ పరిరక్షణ- పాఠశాలల అభివృద్ధి కోసమై తాను ఒక్కడే కదిలి భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ పేరుతో తనకి నచ్చిన విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు, వీరి సేవా దృక్పథానికి ఛత్రపతి శివాజీ సేన తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వారికి వారి అమ్మ నాన్నలు పిల్లికండ్ల వెంకట్రాములు జయశ్రీ గార్లకి శాలువతో సత్కరించడం జరిగింది. ముందు ముందు జరిగే సేవ కార్యక్రమాలలో తాము కూడా రామకృష్ణ అన్న వెంట ఉంటామని ఛత్రపతి శివాజీ సేన నాయకులు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07:**



వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, జిల్లా రవాణా అధికారి సంతోష్, కార్మిక శాఖ అధికారితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ --ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎతైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓపిఎంఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కౌలు రైతు ధ్రువీకరణ పత్రం ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న, పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

- నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి...
- రోగులకు సరైన వైద్యం అందాలి....

భూ భారతి,ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు....

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....

మెదక్ /కొల్చారం ఏప్రిల్07(అక్షర కలం):-






జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం రామాయంపేట మండలంలో,నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు.రామాయంపేట ప్రభుత్వ పాఠశాలలో, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలన్నారు. స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు. నిజాంపేట్ పిహెచ్సి నీ పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందాలన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు అందించాలని వైద్యులకు సూచనలు అందించారు.నిజాంపేట తహసిల్దార్ కార్యాలయన్నీ తనిఖీ చేశారు భూ భారతి దరఖాస్తులను, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో ఉండొద్దు అన్నారు. భూ సర్వే ,ఇసుక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది.









## చెన్నైపై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ ఫైర్


2026 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండు మ్యాచ్?ల్లో ఓడిపోవడాన్ని ఆ ఫ్రాంచైజీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా పంజాబ్?తో మ్యాచ్ అనంతరం స్టేడియం బయటే జట్టు ఆట తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేలంలో భారీ ధర దక్కించుకున్న కార్తిక్ శర్మ రెండు మ్యాచ్?ల్లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. దీనిపై తాజాగా చెన్నై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ స్పందించాడు. కార్తిక్ శర్మతోపాటు ప్రశాంత్ వీర్?ను అధిక ధరకు కొనుగోలు చేశారని అన్నాడు. అలాగే మ్యాచ్?ల విషయంలో సీఎస్కే అనుసరిస్తున్న స్ట్రాటజీలపైన మండిపడ్డాడు. అసలు ఇలాంటి ఐడియాలు ఎవరిస్తున్నారో అంటూ ఫైర్ అయ్యాడు. ముఖ్యంగా కార్తిక్, ప్రశాంత్ వీర్?పై పెట్టిన భారీ పెట్టుబడి గురించి ప్రస్తావించాడు. ఈ మేరకు పంజాబ్?తో మ్యాచ్? అనంతరం తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ యువ ఆటగాళ్ల ఎంపికపై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 'అసలు కార్తిక్, ప్రశాంత్?ను తీసుకోవాలని చెన్నైకి ఎవరు సలహా ఇచ్చారో తెలియదు. వాళ్లు పరుగులు సాధిస్తే నేను కచ్చితంగా ఆశ్చర్యపోతాను. ఒకవేళ వాళ్లిద్దరూ రన్స్ చేసినా అవి అదృష్టం కొద్దీ వచ్చినవే అనుకుంటా. ఈ ఇద్దరూ మంచి ఆటతీరుతో, నాణ్యమైన షాట్లు ఆడాతారని నాకైతే నమ్మకం లేదు. నా లెక్క ప్రకారం ఈ ఇద్దరికీ భారీ ధర పెట్టారు.

## నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్?ను కూడా మ్యాచ్?లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్?లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాకు మ్యాచ్?లు లేని సమయంలో లండన్?కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్?లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ అయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్? చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్?సైడర్? షో లో విరాట్?ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు?' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్? అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్? కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?' అని రివర్స్?లో నాగ్స్?ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్? ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా








## రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.



## పరశురాముడు. .రెండూ రణ్‌బీర్ కపూరే

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది.



## తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సంక్షేమ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందాలి

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## శాలిగౌరారం మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

## రూ. 8.20 కోట్ల పనులకు శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్లతో కలిసి నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, బైరవుని బండలో భైరవుని బండ నుండి నక్కలపల్లి వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘ బంధ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి గూడు లేని నిరుపేదలకు







ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నదని, ఈ ఇండ్లు పేద వర్గాలకు అందాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అమలు చేస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలు కింది స్థాయికి వెళ్లినప్పుడే అర్ధమంతమవుతాయని అన్నారు. ముఖ్యమైన పనులకు మాత్రమే నిధులు వెచ్చించి పూర్తిచేసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాలిగౌరారం మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మండలాభివృద్ధికి సహకరించాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రణాళిక 99 రోజుల రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా భైరవుని బండలో పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పుడే గ్రామం అభివృద్ధి అవుతుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. ఇడుపులపాడు ,జూల వారి గూడెం, శాలిగౌరవరం నుండి వంగమర్తి వరకు పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణాలను పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. అలాగే నియోజకవర్గంలో చిన్నచిన్న డొంక రోడ్లు ఉన్నాయని వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయని, అందువల్ల డిఎంఎఫ్ టి కింద ఈ రోడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న వ్యవసాయ పనిముట్ల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేయాలని, ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రెండో విడత కూడా అర్హులైన వారికి ఇద్దరమ్మ ఇండ్లు వస్తాయని, ప్రజలు వారి పిల్లలని బాగా చదివించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లతోపాటు, రైతు భరోసా ,రైతుల సంక్షేమం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు. ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవం కింద ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రధానాస్పత్రిలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అక్కడ వైద్య చికిత్సలు పొందాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ని కలిసిన రైతులు

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**చౌటుప్పల్,(అక్షర కలం):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ గల భూమిని పోలీస్ బెటాలియన్కు కేటాయిస్తున్నారని బాధిత రైతులు,సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తో కలిసి హైదరాబాద్ లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలివేరు అంజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి శీను,బిఆర్ఎస్ నాయకులు చిలువేరు కిష్టయ్య,చిలివేరు అంజయ్య,మెగావత్ నరసింహ,బానోతు బాలకిషన్,రైతులు చిలువేరు నరసింహ, తదితరులు,పాల్గొన్నారు.

# రగ్బీ క్రీడాకారుడికి 'కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్' చేయూత

## శివలింగ స్వామికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేత

## క్రీడలకు పేదరికం అడ్డుకాకూడదు: నిర్వాహకులు



**అక్షరకలం దేవరకొండ**

క్రీడలలో రాణించే ప్రతిభావంతులకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో కొండమల్లేపల్లికి చెందిన కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ మరోసారి తన ఉదారతను చాటుకుంది. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డి.ఎం. కుంట గ్రామానికి చెందిన రగ్బీ క్రీడాకారుడు అందుగుల శివలింగ స్వామికి మంగళవారం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డి.ఎం. కుంట గ్రామానికి చెందిన పెద్ద ముత్యాలు, రమణ దంపతుల కుమారుడైన శివలింగ స్వామి ప్రస్తుతం దేవరకొండ బీసీ గురుకులంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. 8వ తరగతి నుంచే రగ్బీపై మక్కువ పెంచుకున్న శివలింగ స్వామి, కోచ్‌ల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయిలో పలు పతకాలు సాధించి, జాతీయ స్థాయికి ఎదిగాడు. ఈ నెల 20న బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనాల్సి ఉండగా, ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనుకాడుతున్న శివలింగ స్వామిని సొసైటీ సభ్యులు ఆదుకున్నారు. ఈ సందర్భంగా కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి నియోజకవర్గానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, పి. సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

**చౌటుప్పల్,(అక్షర కలం):**

సంస్థాన్ నారాయణపురం మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.లబ్ధిదారు మండల కేంద్రంలోని చిమిర్యల గ్రామానికి చెందిన దౌల శివకుమార్ కి 28,000 రూపాయలు,గోగుల ధనలక్ష్మి 32,000,చిన్ని జయమ్మ కి 52,000,కొండూరు ఎల్లయ్య కి 60,000 రూపాయలు,ఆరుట్ల కేతమ్మ 38,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.చిమిర్యాల గ్రామానికి మొత్తం లబ్ధిదారులకు 2,10,000 రెండు లక్షల పదివేల రూపాయలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని దిలీప్,దౌల నవీన్ కుమార్,ఆరుట్ల కృష్ణ,కేశాని నరేందర్,దండుగుల శ్రీనివాస్,పల్లపు వెంకటేష్,కొండూరు నవీన్, తదితరులు,పాల్గొన్నారు.





# రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు

## కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కి తెలియచేయండి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక శాలిగౌరారం మండలం బైరవుని బండలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో



ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుకుగాను 408 ధాన్యం కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన గ్రేడ్ "ఏ" ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ కు 2369 రూపాయల మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం సేకరణ పై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ధాన్యం లో తేమ లేకుండా, తాలు,తరుగు ఉండకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, టార్పాలిన్లు , తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధాన్యం మార్కెట్ కు వచ్చే అవకాశాలను బట్టి ఆయా ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లర్ల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**శాలిగౌరారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లతో కలిసి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవుని బండ, పేర్క కొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా పేర్క కొండారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా అలాగే గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని , అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన పనులను చేసేందుకు కృషి చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెద్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే అవి సద్వినియోగం అవుతాయని అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు. బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, ప్రపంచాన్ని జయించే విధంగా ప్రపంచం వైపు అడుగులు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, సర్పంచ్ నాగలక్ష్మి, ఎంఈఓ ,మార్కెట్ కమిటీ చైర్మన్, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సమసమాజ స్థాపనే 'సిపిఐ' ధ్యేయం: పల్లా నరసింహ రెడ్డి

**ఘనంగా 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమం**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ధ్వజం**



అక్షరకలం దేవరకొండ

సమాజంలో అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పోరాడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విప్లవ పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు. కులమతాల పేరుతో ప్రజల మధ్య విభజన రేఖలు గీయడం మానవ సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి తెలంగాణ సాయుధ పోరాటం వరకు 5 వేల మంది అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించబడిన పార్టీ ఇదని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యుద్ధాల సాకుతో నిత్యవసర వస్తువుల ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలిచే సిపిఐని మరింత బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి.సుదర్శన్ రెడ్డి, వల్లమల ఆంజనేయులు, నాయకులు సొమ్లా నాయక్, కల్లు చరణ్ రెడ్డి, పి. శ్రీనివాస్, పి. వీరస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరపాలి: ఎమ్మెల్యే బాలు నాయక్

**సమతా సైనిక్ దళ్ కరపత్రం ఆవిష్కరణ**



అక్షరకలం దేవరకొండ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో, వైభవంగా నిర్వహించాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జయంతి ఉత్సవాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు అందాలని ఆకాంక్షించారు. ఏప్రిల్ 14న దేవరకొండ బస్టాండ్ మరియు కొండమల్లేపల్లి కేంద్రాల్లో జరిగే వేడుకలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ హనుమంత్ సాయి చంద్ర, రాణ జిల్లా అధ్యక్షుడు మద్దిమడుగు భిక్షపతి, ఉపాధ్యక్షులు యేకుల సురేష్, బర్పట్టి వెంకటయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ యేకుల అంబేద్కర్, డిండి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులు

**--జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**

అక్షరకలం హుజూర్ నగర్

స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులచే పాఠ్యాంశాలను చదివించి, సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ రేపటి భవిష్యత్తుకు పునాదులు మీరే అని, ఎస్ ఏ 2 పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని,వారికి సలహాలు సూచనలు తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజన



పథకాన్ని మరియు పాఠశాల ఆవరణను సందర్శించారు. వాటి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రేపటినుండి జరుగు సమ్మేటివ్- 2 పరీక్షలను అన్ని యాజమాన్యాలు కాల నిర్ణయ పట్టిక ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మహబూబ్ జానీ, వెంకటయ్య కె.వి.సత్యనారాయణ, లావణ్య, జయమ్మ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్పాట్ మూల్యాంకన రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలి

**---ఉపాధ్యాయ సంఘాల డిమాండ్**

అక్షరకలం నల్గొండ

పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు గత పెండింగ్ బకాయిలతో పాటు ప్రస్తుత రెమ్యూనరేషన్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాలు నిరసన చేపట్టాయి.






లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వద్ద ఉపాధ్యాయుల నిరసన

మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో టిటిజెఏసి, యు పి ఎస్ సి, జాక్టో ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పాట్ క్యాంపు అధికారికి అందజేశారు. 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి స్పాట్ మూల్యాంకనం, 2024 అక్టోబర్‌లో ప్రభుత్వం చేపట్టిన కుల గణన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావాల్సిన పారితోషికాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. గత ఏడేళ్లుగా ఎస్ఎస్సి స్పాట్ రెమ్యూనరేషన్ పెంచలేదని, ఇంటర్మీడియట్ తరహాలో పదవ తరగతి స్పాట్ రేట్లను కూడా కనీసం 50శాతం పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఏడాది మూల్యాంకనం పూర్తికాగానే, చివరి రోజే ఉపాధ్యాయుల ఖాతాల్లో పారితోషికం జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. అనేక మార్లు విన్నవించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నేతలు పాల్గొన్నారు. పి ఆర్ టి యు నాయకులు కాలం నారాయణరెడ్డి, మేకల జాన్ రెడ్డి, సత్తయ్య. టీఎస్ యుటిఎఫ్ నాయకులు పెరుమాళ్ళ వెంకటేశం, ఎడ్ల సైదులు, నర్రా శేఖర్ రెడ్డి, అరుణ, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, పద్మ, మమత, శ్యాం, రవీందర్. డిటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకులు, ఏడుకొండలు, ఎస్ టి యు టి ఎస్ నాయకులు భాను ప్రకాష్, టిఆర్టిఎఫ్ నాయకులు జనార్ధన్, పండిత పరిషత్ నుండి ఎండి. యూసిపుద్దీన్ వీరితో పాటు జిల్లాల, మండల స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

అక్షరకలం హుజూర్ నగర్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగగిరి ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ-శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని




సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం మరియు మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో “కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, సూపర్ వైజర్ సి ఎచ్. పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివ, ఇందిరాలరామకృష్ణ, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత,”ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల రుణాల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలి

**--భువనగిరి కెనరా బ్యాంక్ ముందు మహిళా సంఘాల ధర్నా**

యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి మున్సిపాలిటీ లోని మహిళా పొదుపు సంఘాల సభ్యులకు తెలియకుండా, వారి పేరుతో రుణాలు తీసుకుని వాటిని దుర్వినియోగం చేసిన మున్సిపల్ ఆర్పీలు, భువనగిరి మున్సిపల్ అధికారులు మరియు భువనగిరి కెనరా బ్యాంక్ అధికారులపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని తులసి సమభావన సంఘం అధ్యక్షురాలు కుక్కదూవు దీప, శ్రీ లక్ష్మీ నరసింహ సమభావన సంఘం అధ్యక్షురాలు కొలువుల లక్ష్మీ లు డిమాండ్ చేశారు. రుణాలు స్వాహా కేసును తప్పుతోవ పట్టించడానికి మున్సిపల్, కెనరా బ్యాంక్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, వారి పేర్లు బయటకు రాకుండా ఉండడానికి ఆర్పీ లకు డబ్బుల ఆశ చూపిస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రుణాల దుర్వినియోగం పై ప్రత్యేక టీం ద్వారా విచారణ జరిపించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. అధిక మొత్తంలో రుణాలు తీసుకుని దుర్వినియోగం చేసినట్టు తెలుస్తోందని, అలాగే భువనగిరి పట్టణంలోని వికలాంగులకు ప్రత్యేక గ్రూపు తయారు చేసి రూణాలు ఇప్పిస్తామని పట్టణానికి చెందిన శివరాత్రి ప్రవీణ్ కుమార్ ఆధార్ కార్డు తీసుకుని అతనికి తెలియకుండా కెనరా బ్యాంకు నుండి, ఒక లక్ష రూపాయల రుణం కూడా పొందినట్టు తెలుస్తుందని వారన్నారు. ఈ సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, అవసరమైతే భువనగిరి మహిళా సంఘాల రుమాలు స్వాహా కేసును సిబిఐ చేత విచారణ జరిపించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ దర్నా కార్యక్రమంలో భువనగిరి పట్టణ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# 2028 జూన్ నాటికి ఎస్ఎల్బీసీ పనులు పూర్తి కావాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ,

దేవరకొండ నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులను 2028 జూన్ నాటికి పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. డిండి మరియు ఎస్ఎల్బీసీ ద్వారా ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు మరియు కాంట్రాక్ట్ ఏజెన్సీలు ఒకే తాటిపై ఉండి సమన్వయంతో పని చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. పరిహారం: ప్రాజెక్టుల కోసం



భూములు ఇచ్చిన రైతులకు, నిర్వాసితులకు (ఔస్టేస్ ) చెల్లించాల్సిన నష్టపరిహారం (=ఒ=) మరియు పునరావాస పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపునకు గురైన గుడితండా, హరిజతండా, పత్యతండా, కారోబార్‌తండా గ్రామాల్లో భూములు, ఇళ్లు కోల్పోయిన ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరగాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గాజీనగర్, శాఖవెళ్ళి, నేరేడుగొమ్ము పరిధిలో ఉన్న భూముల మిస్సింగ్ సర్వే నెంబర్లను వెంటనే సర్వే చేసి, బాధిత రైతులకు టైటిల్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారికి రావలసిన నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. "ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ప్రజల హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత."– నేనావత్ బాలు నాయక్, ఎమ్మెల్యే. ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ బద్రు నాయక్, ఎఫ్‌డీవో రాజ్ కుమార్, ఆర్డీవో రమణా రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నీలా, అరుణ, డీఎఫ్‌వో సంగీత, ఈఈలు సత్యనారాయణ, రాములు, జాదవ్ యాదవ్ మరియు ఇతర రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రామసాని లక్ష్మమ్మ మృత దేహానికి నివాళులు అర్పించిన జిట్టా సునీత



యాదాద్రి భువనగిరి అక్షర కలం

బీబీనగర్ మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన రామసాని శ్రీనివాస్ రెడ్డి నాన్నమ్మ, రామసాని లక్ష్మమ్మ , వృద్ధాప్యం , అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి సతీమణి జిట్టా సునీత రామసాని లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, లక్ష్మమ్మ మృత దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నరావులపల్లి సర్పంచ్ కొమిరే శ్రీకాంత్ యాదవ్, నాయకులు సోమరం శంకర్, సామల ప్రవీణ్ రెడ్డి, మద్దూరి జంగయ్య, బద్దం స్వామి, రొయ్యల పవన్ తదితరులు ఉన్నారు.

# దేవరకొండలో 'సన్ రైజ్ కోచింగ్ సెంటర్' ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో గల పాత కవిత కాలేజీ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన లి'సన్ రైజ్ కోచింగ్ సెంటర్'లిను స్థానిక ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన అకాడమీలోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. దేవరకొండ ప్రాంత విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కోచింగ్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చిన యాజమాన్యాన్ని అభినందించారు. ముఖ్యంగా నవోదయ పూర్వ విద్యార్థుల పర్యవేక్షణలో ఈ శిక్షణ కొనసాగడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.

కోచింగ్ సెంటర్ ప్రత్యేకతలు:
ఈ సెంటర్‌లో ఈ క్రింది పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందించనున్నారు
నవోదయ విద్యాలయం ఎంట్రన్స్
స్టేట్ ఒ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్
రాష్ట్రీయ మిలిటరీ స్కూల్
గురుకుల మరియు ఏకలవ్య పాఠశాలలు

విద్యార్థుల సౌకర్యార్థం రెసిడెన్షియల్ (వసతితో కూడిన), సెమీ రెసిడెన్షియల్ మరియు డే స్కాలర్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవరకొండ, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి నేనావత్ బాలు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కోచింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి ఆరో తేజ

చౌటుప్పల్,(అక్షర కలం):



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి (ఆరో తేజ్)ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు వారి తల్లి అయినటువంటి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు,అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు,అద్దాల పంపిణీ,మందుల పంపిణీ అదేవిధంగా గురుకుల పాఠశాలల్లో,హాస్టల్లో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తు విద్యా వ్యవస్థను బలోపితం చేస్తున్నారని,నియోజకవర్గం లోని పేద కుటుంబాల వారికి ఆరోగ్యం విషమించినట్లయితే వారి రక్షణ నిమిత్తం ఆయన సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించి ఎంతోమంది అభాగ్యులను కాపాడుతున్నారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కి మంత్రి పదవి వచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెంది మరో 10 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉదయ సముద్రం,అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్,మాద ఎడవల్లి, శివన్నగూడెం, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లిపాకల, చింతచెట్టు తండా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేస్తే వర్ష కాలం వచ్చే లోపు ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయవచ్చని రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయము చేసుకుంటూ భూ సేకరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.



భూసేకరణ, పునరావాసం కల్పన,నష్ట పరిహారం చెల్లింపులలో

ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలన్నారు. పునరావాస కేంద్రాలలో రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు లాంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని తెలిపారు. ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు.

# క్షణికావేశంలో వివాహిత ఉరి వేసుకుని బలవన్మరణం

### అనాథలైన ఇద్దరు చిన్నారులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం



జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఓ వివాహిత మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం వైజాగ్ కు చెందిన లలిత, లక్ష్మీ నాయుడు సంవత్సరకాలంగా భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీ లో నివాసం ఉంటున్నారు. వీరికి 7 సంవత్సరాల బాబు( హిమేంద్ర నాయుడు), రెండు సంవత్సరాలు పాప ( జోషిత) ఉన్నారు. లక్ష్మీ నాయుడు భువనగిరి శివారులోని ఏజిఐ గ్లాస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గత కొంత కాలంగా భార్యా భర్తలు గొడవలు పడుతున్నట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో భార్యాభర్తలు గొడవపడి, ఆవేశంతో బాత్రూమ్ లోకి వెళ్లిన లలిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆసమయంలో భర్త ఇంట్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా క్షణికావేశంలో లలిత తీసుకున్న నిర్ణయం ఇద్దరు చిన్న పిల్లల పాలిట శాపంగా మారింది. ఎంతో అందమైన చిన్నారులు, కన్నతల్లి ని కోల్పోయి అనాథలైన సంఘటన చూసిన పలువురుని కంటతడి పెట్టిస్తుంది. కనీసం ఆ కన్నతల్లి పిల్లల కోసమైనా తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి ఉండే అని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# విజయ మృతి బాధాకరం

అక్షరకలం కోదాడ

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం,రత్నవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సైదయ్య సతీమణి, ఐద్వా నాయకురాలు కన్నెబోయిన విజయ గుండెపోటుతోమృతిచెందడంతో వారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కోదాడమాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కార్యదర్శి వర్గ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బుర్రిశ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు ముత్యాలు,



భద్రయ్య,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వీర బాబు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, కాసాని శీను తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన రామిని భుజంగ్ రెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు.

# ధరల భారానికి ప్రభుత్వాలదే బాధ్యత



అక్షర కలం : చిట్యాల

అంతర్జాతీయ యుద్ధాల నెపంతో నిత్యావసరాలు, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు మంగళవారం చిట్యాల మండల పరిధిలో వెలిమినేడులో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ యుద్ధ నివారణ చర్యలు చేపట్టకుండా అమెరికాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కేరళ ఆదర్శ పాలనను విమర్శించే ముందు, సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, నెలికంటి నర్సింహా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్,సుర్కంటి మోహన్ రెడ్డి,అరూరి దుర్గయ్య,శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో మెగా హెల్త్, కంటి శస్త్ర చికిత్స శిబిరం --- సర్పంచ్ దున్నా శ్రీనివాస్

అక్షరకలం కోదాడ



స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియు యశోద హాస్పిటల్ మలక్ పేట ఆధ్వర్యంలో శనివారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మెగా హెల్త్, ఐ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్,చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ లు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో అన్నీ రకాల విభాగాల డాక్టర్స్ అందుబాటులో ఉంటారని,పరీక్షలు బీపీ,షుగర్,ఈసీజీ,2డి ఏకో,కంటి పరీక్షలు నిర్వహించి,క్యాటరక్ట్ ఉన్నవారికి గుర్తించి. సర్జరీ కావాల్సిన వారికి సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ కు బస్సు లో అదే రోజూ తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారని నిర్వహకులు తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 4000 రూపాయల విలువ గల పరీక్షలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు గ్రామ సర్పంచ్ చరవాణి 90109 41994,ఉప సర్పంచ్ చరవాణి 9705052900 ద్వారా పేర్లు నమోదు చేసుకోగలరని తెలిపారు.

# పిడమర్తి బాబురావుకు దళిత రత్న పురస్కారం

అక్షరకలం కోదాడ



కోదాడ పట్టణానికి చెందిన పిడమర్తి బాబురావు దళితరత్న పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో ఎంఆర్పిఎస్ నాయకులు పిడమర్తి బాబురావు మాదిగకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ మాదిగ చేతుల మీదుగా ఆయన ఈ దళిత రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మేడి పాపన్న, చింతాబాబు మాదిగల ఆధ్వర్యంలో సాగిన మలిదశ ఉద్యమంలో బాబురావు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. కాగా తనకు ఈ పురస్కారం లభించేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాల్లేటి లక్ష్మణ్ మాదిగ, బచ్చలకూరి నాగరాజు మాదిగ లతో పాటు రాష్ట్ర, జిల్లా, కోదాడ ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సారపాకలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్

అక్షర కలం / బూర్గంపహాడ్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల.రేవంత్ రెడ్డి,రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మాత్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి , మరియు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం.వెంకటేశ్వర్లు,అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. ఇందులో భాగంగా.సారపాకమేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇళ్లు లేని ప్రతి అర్హునికి గూడు కల్పించాలనే సంకల్పంతో సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్, పెండింగ్‌లో ఉన్న పట్టాల పంపిణీ ప్రక్రియనువేగవంతం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగాగ్రామంలోనిఅ ర్హులైన



లబ్ధి దారులకు పట్టాలను అందజేస్తున్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మ పేట ప్రాంతానికి చెందిన ఆదిమూలం వెంకటేశ్వర్లు కి ప్రభుత్వం తరపున ఇందిరమ్మఇళ్లపట్టానుఅందజేయడం జరిగింది.ఏళ్ల తరబడి సొంత గృహం కోసంఎదురుచూస్తున్నసామాన్యులకు, ప్రభుత్వ చొరవతో నేడు భరోసా లభిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించటమే ప్రభుత్వం ఒక లక్షణం అని ఆయన అన్నారు

# సీఎం సహాయనిధి పేదల తక్షణ వైద్యానికి ఒక వరం ---- శాసనసభ్యులు కోరం కనకయ్య.

అక్షర కలం / ఇల్లందు.

పేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యం కోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని, కుల మతాలకు అతీతంగా పేద ప్రజలను ఆదుకోవడం ఒక లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా వైద్య ఖర్చుల నిమిత్తం సహాయశీ కోరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేస్తుందన్నారు. ఇల్లందు మండలం, పట్టణం కలిపి103 మంది లబ్ధిదారులకు 33, 16,500 రూపాయల సీఎంఆర్ చెక్కులను ఇల్లందు శాసనసభలు కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గత పది ఏళ్ళు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలన్నారు. బిఆర్ఎస్ గత ప్రభుత్వం అర్హులైన పేద వారందరికీ డబుల్ బెడ్ రూమ్ కట్టివ్వలేదని ఇల్లందు పట్టణంలో అసలు డబుల్ బెడ్రూమ్ మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక



నూతన రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇల్లందు నియోజకవర్గంలో పట్టణంలో 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసామని గృహప్రవేశాలు సైతం పూర్తి అవుతున్నాయని ఆయన తెలిపారు. మరో విడతగా 4,500 ఇళ్లను అర్హులైన పేదవారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. ఇది పేదల ప్రభుత్వమని మహిళా ప్రభుత్వమని కోరం కనకయ్య అన్నారు. ఇప్పటికే మహిళలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని రానున్న కాలంలో హామీలు ఇచ్చిన వన్నీ పూర్తి చేయనున్నామని ఆయన తెలిపారు. నూతన రహదారుల అభివృద్ధితో పాటు గ్రామ, పట్టణ, మండలాల అభివృద్దే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజలకు ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటిని రానున్న కాలంలో అమలు చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. పేద, నిరుపేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఆశీస్సులు అంది ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు ఏఎంసి చైర్మన్ భానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు మాజీ వైస్ఎంపీపీ మండల రాము, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, మహిళా కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాకాటి భార్గవ్,వివిధ వార్డుల కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, రవిశంకర్, కమల్ కోరి,సైదా మియా నీరుడు ఉపేంద్ర, చిల్లా విజయభారతి, రాధా కమల్ కోరి,ఉల్లింగుల విజయలక్ష్మి సతీష్,అజ్మీర వంశీ, రాయల్ మున్నా ఖుష్బూ, జాఫర్,సర్పంచులు, పాల్గొన్నారు.

# జానంపేట లో 108 అంబులెన్స్లో లో తనిఖీలు.



అక్షర కలం/ పినపాక.

పినపాక మండలం, జానంపేట గ్రామానికి సేవలందిస్తున్న 108 అంబులెన్సు జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆడిట్ అధికారి కిషోర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరికరాలు, మందుల లభ్యత, ఆక్సిజన్ నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి గోల్డెన్ అవర్లో బాధితులను ఆసుపత్రులకు చేర్చాలని సూచించారు.ఈ తనిఖీలో భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్ ఇ ఎం టి రమ్యక్రిష్ణ పైలట్ తేజ లు పాల్గొన్నారు..

# హోమియోపతి ఆయుష్ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ అదనపు వైద్య కారి డాక్టర్,, సైదులు,

అక్షర కలం / భద్రాచలం

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిబి.రాహుల్ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు హోమియోపతి వైద్యంపై ఎంతో నమ్మకం ఉందని, అందుకు సుదూర ఆదివాసి గిరిజన గ్రామాలను నుండి వచ్చే గిరిజనులకు క్రమంతప్పకుండా హోమియో పతి వైద్యం చేసి వారికి సరిపడా మందులు అందజేసి వాడే విధానముగురించితెలియజేయాలని ఐటిడిఏ అదనపు వైద్యాధికారిడాక్టర్ సైదులుసిబ్బందికితెలిపారు.మంగళవారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న హోమియోపతి ఆయుష్ విభాగాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల రుగ్మతలకు మరియు జబ్బులకు హోమియోపతివైద్యంచేయించుకోవడానికి ఎంతో నమ్మకముతో ఆయుష్ విభాగానికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించి సరిపడా మందులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ముందుండటం ప్రశంసనీయం

అక్షర కలం / భద్రాచలం




భద్రాచలం అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు.వ్యాక్సిన్ పోస్టర్ని ఆవిష్కరించిన భద్రాచలం సిఐ నాగరాజు మరియు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది. మహిళల్లో గర్భసంచి మరియు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సిన హెచ్ పి వి. వాక్సిన్ యొక్క ఆవశ్యకతనితెలియపరుస్తూ తొమ్మిదినుండినలభైఐదుసంవత్సరాలు నిండిన బాలికలు మరియు మహిళలు హెచ్ పి వి.వాక్సిన్ తప్పక వేయించుకోవాలి అని అవగాహన కల్పించే పోస్టర్ ని నేడు స భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు చేతులు మీదుగా విడుదలచేయడం జరిగింది.ఈసం దర్భంగాసమాజానికి ఉపయోగ పడే కార్యక్రమలకు శ్రీకారం చుట్టిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ ని సి ఐఅభినందించారు.అనంతరం భద్రాచలంప్రభుత్వఏరియాహాస్పిటలవైద్యసిబ్బందిపోస్టర్లనిఆవిష్కరించి,ఈ వెక్సిన్ అన్ని ఆసుపత్రులలో లభిస్తుందని,కావునఅందరుతప్పకుండ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, 15 వేల జరిమానా

అక్షర కలం/ కారేపల్లి:

లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడుఅదెర్ల ఉపేందర్ (54 సం.)కు యావజ్జీవ కారాగార శిక్ష, 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారు.

**కేసు వివరాలు ప్రకారం..**

2021 ఏప్రిల్ 21న ఓ వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిశరీర భాగాలను ముక్కలుగా చేసి రైలు పట్టాలపై పడవేసిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లిలో పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కారేపల్లి అంబేద్కర్ కాలనీకి చెందిన ఆదెర్ల ఉపేందర్.. అనే వ్యక్తి భజ్యాతండాకు చెందిన అజ్మీరా నాజి(70) అనే వృద్ధురాలిని లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకు తన ఇంటి వద్దనే హత్య చేశాడు. కాళ్లు, చేతులు, తలను మొండెం నుంచి వేరు చేసి బస్తాలో వేసుకుని మరో యువకుడి సాయంతో తరలించేందుకు ప్రయత్నించాడు. యువకుడు ఆ బస్తా గురించి అడగ్గా.. అది అడవి పంది అని, దుర్వాసన వస్తుండటంతో అటవీ అధికారులు చూస్తే కేసు అవుతుందని బయట పడవేస్తున్నానని నమ్మబలికి ఆ యువకుడి సాయంతో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం తిర్లాపురం రైల్వే ట్రాక్పై పడవేశారు. అయితే, ఉపేందర్ మాటలతో అనుమానం వచ్చిన సదరు యువకుడు మూట విప్పి చూడగా అందులో మొండెం కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన సదరు యువకుడు కారేపల్లి పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఉపేందర్ను పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా.. తాను లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకే హత్య చేశానని, శవాన్ని మాయం చేసేందుకే ఇలా చేశానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నట్లు తెలిపారు.కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, (ప్రస్తుతం రిటైర్డ్) అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్లు పి.సురేష్, శ్రీనివాసులు, ఆరిఫ్ అలీఖాన్, అదనపు ప్రభుత్వ న్యాయవాధ్రి. స్వప్న, కారేపల్లి ఎస్సై గోపి,కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ ఎ. వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (గా×)) యూసఫ్ (హోంగార్డ్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి, ఏప్రిల్ 07 అక్షర కలం ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న



సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. అధికారులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు జవాబుదారీతనంగా



వ్యవహరించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరు కాని 6 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని తహశీల్దార్ ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను తప్పక పాటించాలి

## సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే సాయి బాబా

మందమర్రి, ఏప్రిల్ 07 అక్షర కలం ప్రతినిధి:

సింగరేణి విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ఉత్పత్తి కంటే రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రత నియమాలు



తూచా తప్పకుండా పాటించాలని సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే సాయిబాబా తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కేకే ఓసిపి గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గని లోపలికి వెళ్లి, క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో ప్రస్తుతం పనితీరును సమీక్షించి, అనంతరం అధికారులకు, కార్మికులకు పలు భద్రత సూచనలు అందజేశారు. అదేవిధంగా మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గనిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కే రఘుకుమార్, ఏరియా ఎస్ఓటు జీఎం జి లలితేంద్ర ప్రసాద్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ఓసిపి రక్షణాధికారి ఎన్ పైడయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకట వంశీధర్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా తెలంగాణ సర్కార్ ; ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం

అక్షర కలం ; చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గంలోని రైతులు తాము పండించిన ప్రతి గింజను అమ్ముకునేలా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని, అన్నదాతలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణంతో పాటు వట్టిమర్తి, వనిపాకల, ఆరెగూడెం, పెద్దకాపర్తి, వెలిమినేడు, సుంకెనపల్లి, గుండ్రంపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రైతు కుటుంబం నుండి వచ్చిన వారు కావడం వల్ల సాగు కష్టాలు ఆయనకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసినప్పటికీ, రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చాలని పట్టుదలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. అంతేకాకుండా రైతులకు ధాన్యానికి బోనస్ అందించడంతో పాటు, రుణమాఫీ,రైతు భరోసా, వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు. మద్దతు ధర విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సకాలంలో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే ఆశ్రయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, ఏఎంసీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, సర్పంచులు కాటం వెంకటేశం, ఆవుల సునీత యాదయ్య, ఆవుల సుందర్, బొంతల చంద్రారెడ్డిలతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ విభాగాల ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లకు ఘన సన్మానం



**మందమర్రి, ఏప్రిల్ 07 అక్షర కలం ప్రతినిధి:**

ఇటీవల మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమితులైన డిసిసి ఉపాధ్యక్షుడు బెల్లంకొండ కర్ణసాగర్ రావు, పట్టణ మున్సిపాలిటీ ఇంచార్జ్ గా నియమితులైన డిసిసి కార్యదర్శి గోపతి బానేష్ లను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి 1 క్వార్టర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జ్ లు కర్ణసాగర్, బానేష్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, కడారి జీవన్ కుమార్, ఎండి పాషా, జమీల్, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు, రాచర్ల గణేష్, రాయబారపు కిరణ్, మూడారపు శేఖర్, మాయా తిరుపతి, సోత్కు ఉదయ్ లు పాల్గొన్నారు.

# న్యాయం చేయమంటే దాడులు చేస్తున్నారు..

## సరిహద్దు రైతులు, పెద్దమనుషులు దౌర్జన్యం..

## పంచాయతీకి అని పిలిచి దాడి చేశారు: బాధితుడు నెల్లూరి రామ కృష్ణ ఆవేదన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో గల రాజేశ్వరపురం గ్రామానికి చెందిన నెల్లూరీ రామకృష్ణ – వాణి దంపతులకు సంబంధించి రాజేశ్వరపురం రెవిన్యూ గ్రామంలో 346 సర్వే నంబర్ నందు 5 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఇఖ్వ: 30/12/2025న ఎడి ఖమ్మం 346, 347, 378, 379 సర్వే నెంబర్లకు సంబంధించి సర్వే నిర్వహించి ఉమ్మడి సరిహద్దు రాయినీ సర్వే ద్వారా పాతించారు. మరుసటి రోజు అనగా 31/12/2025న పై సర్వే నంబర్లలో గల 378, 379 సర్వే నెంబర్లకు చెందిన రైతులు సర్వే చేసి పాతిన ఉమ్మడి సరిహద్దు రాయిని అక్రమంగా తొలగించారు. దీనిపైన నేను అనగా నెల్లూరి వాణి ఈ సమస్యపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు అక్రమంగా రాయి పీకిన నలుగురిపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన పోలీసులు విచారణ చేసి ది. 26/03/2026న ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేశారు. అక్రమంగా పీకిన సరిహద్దు రాయిని మళ్లీ ఏర్పాటు చేయించాల్సిందిగా పోలీసు వారిని కోరగా పోలీస్ శాఖకు సంబంధం లేదు రెవిన్యూ వారిని సంప్రదించాలని సూచించారు. 06.04.3026 రోజున నేలకొండపల్లి ఎస్సై సంతోష్ మా సరిహద్దు రాయి సమస్యను పరిష్కరిస్తానని తెలిపి చేను వద్దకు ఇద్దరు పెద్దమనుషులను తీసుకొని రమ్మన్నారు. అక్కడకు వెళ్లిన తర్వాత ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలానికి చెందిన డొంక ప్రదేశాన్ని ఆక్రమించుకున్న రైతుకు మేలు జరిగేలా.. నాకు అన్యాయం చేసేలా.. నా వ్యవసాయ భూములోనే గల పొలం స్థలాన్ని దారికి ఇవ్వమని ఇబ్బంది పెట్టారు. ఈ విషయాన్ని మేము వ్యతిరేకించాం.. మా భూమి మేము ఎందుకు ఇస్తాము.. ఇది మా సొంత భూమి అని ఎస్ఐకి చెప్పి ఇంటికి వెళ్ళిపోయాం. ఈరోజు అనగా ది. 7/4/2026న మంగళవారం రోజున ప్రభుత్వ డొంక ప్రదేశాన్ని ఆక్రమించిన యలముడి శేఖర్ (సర్వేనెంబర్ 379), పోలంపల్లి ఉపేందర్ (సర్వేనెంబర్ 378), వీరికి అనుకూలంగా ఉన్న పెద్దమనుషులలో జటావ్లి వెంకన్న మళ్లీ ఈరోజు పంచాయతీకి రావాలని స్థానిక పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ దండా రంగయ్య సమక్షంలో పిలిపించారు. ఈ విషయంపై నేను, నా భార్య ఇద్దరం కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లాం. ఎడి ఖమ్మం సర్వే ప్రకారం కుదరదు, అది తప్పు అని వారే సొంతంగా నిర్ణయిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసేలా నీ వ్యవసాయ భూమికి ఎలా వెళ్తావు నీ సంగతి చూస్తా నీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడి మాపై (నేను, నా భార్య) దాడులు చేశారు. మా కుటుంబంలో నేను, మా నాన్న, మా తమ్ముడు వికలాంగులం అవ్వడంతో సమాజంలో వెనుకబడి ఉండడం చేత మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. నన్ను ఒంటరిగా రమ్మని చెప్పడంతో నేను నా భార్యని తీసుకొని వెళ్ళాను. తీరా అక్కడికి వెళ్లేసరికి అవతల వైపు వ్యక్తులకు సంబంధించి 30 మంది దాకా వత్తాసుగా వచ్చారు. వీరందరూ కలిసి మమ్మల్ని బలవంతంగా ఒప్పందానికి ఒప్పుకోవాలి అంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతూ నన్ను, నా భార్యను కొడుతూ ఇష్టానుసారంగా దౌర్జన్యం చేశారు. నన్ను చంపుతాను అంటూ బెదిరింపులకు పాల్పడుతూ మీది మీదికి వచ్చారు. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని ఎడి ఖమ్మం నిర్వహించిన సర్వే ప్రకారంగా క్షేత్రస్థాయిలో ఉండేలా చూస్తూ మాపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మాకు వీరందరినీ నుంచి ప్రాణహాని ఉందని, వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలని మీడియా ద్వారా కోరుతున్నామన్నారు.




# వాటర్ డిస్పెన్సర్ ను ప్రారంభించిన జడ్జి సూరి రెడ్డి...

**అక్షర కలం/పినపాక.**

మణుగూరు మండలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సహకారంతో కోర్టుకు వచ్చే బాధితులు, ప్రజలు, న్యాయవాది, సిబ్బంది కొరకు ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ డిస్పెన్సర్ ను మణుగూరు



మెజిస్ట్రేట్ జడ్జి కంభపు సూరి రెడ్డి , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ పుట్ట శ్యామ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురుకృష్ణ లు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోర్టు కేసుల నిమిత్తం ఎక్కడి నుంచో వచ్చే బాధితులకు అదేవిధంగా దాహం తీర్చుకోవడం కోసం కోర్టులో పనిచేసే న్యాయవాదులు సిబ్బందికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్యామ్ కుమార్ కి మణుగూరు జడ్జి కె సూర్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కమీషన్ పెంపు హర్షించదగ్గ విషయం

## మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనం

## ఈ ఎస్డీ కమీషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు-మీసేవ నిర్వాహకులు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 07:**

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మెరుగైన సేవలను అందిస్తున్న మీసేవ కేంద్రాల యూజర్ ఛార్జీల పెంపు నిర్వాహకులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని మీసేవ నిర్వాహకులు చుక్క భరత్, ఎలుక నవీన్, అనంతారం నగేష్, మహేష్, దినేష్ తెలిపారు. ప్రభుత్వం మీసేవ యూజర్ ఛార్జీలను పెంచిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ బంకెట్ హాల్‌లో మీసేవ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మేనేజర్ కమటం ఆనంద్ కుమార్, టీజీటీఎస్ జిల్లా మేనేజర్ మారాఠి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని మీసేవ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జిల్లా మేనేజర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు గత పన్నెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కమీషన్ పెంపు కల






నెరవేరిందని తెలిపారు. నిర్వాహకులు ప్రజలకు మరింత చేరువై మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అలాగే నిర్వాహకులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మీసేవ నిర్వాహకులు ఆనంద్, జగన్, అనంతారం నగేష్, భరత్, నవీన్, దినేష్ మాట్లాడుతూ, మీసేవ నిర్వాహకులు ఎలాంటి పొరపాట్లు చేయకపోయినా ఇంటర్నెట్ సేవలలో జరిగిన తప్పులను తమపై మోపడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరపాట్ల అసలు కారణాలను వెలికి తీసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మీసేవ నిర్వాహకుల కోసం వెల్ఫేర్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని, తమను గ్రూప్-4 ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత పన్నెండు సంవత్సరాలుగా పెరగని కమీషన్‌ను ప్రభుత్వం ఇప్పుడు పెంచినందుకు ఈఎస్డీ కమీషనర్ రవి కిరణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రఘు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి

## ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు. రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ. దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్, ఫార్మసిస్ట్ ఎస్.కే. ముదస్సర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించేలా కృషి చేయండి

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి డబ్ల్యూజేఐ వినతి

## ఖచ్చితంగా కేంద్రంతో మాట్లాడి పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం: కరోనా సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీలను (రైల్వే కన్సెషన్) పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన జర్నలిస్టుల రైల్వే పాసుల సమస్య తన దృష్టిలో వుందన్నారు. ఖచ్చితంగా సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు కేంద్రం రైల్వే ప్రయాణ రాయితీ పాసులను పునరుద్ధరించక పోవడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చక్కబడి, రైల్వే సేవలు పూర్తి స్థాయిలో పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను మాత్రం ఇంకా పునరుద్ధరించ లేదని ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తెచ్చారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా గతంలో రాయితీలను పునరుద్ధరించాలని సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ మరియు జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఆర్థిక భరోసానిచ్చేదని, పాసులు నిలిపి వేయడం వల్ల జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు ప్రకటన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పరిగి పర్యటనకు వెళ్లనీయ్యకుండా మాజీ మంత్రి హరీష్ రావును నిర్బంధించడం, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని అరెస్ట్ చేయడం అక్రమం,అప్రజాస్వామికం అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న,పోరాడుతున్న బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉప నాయకులు హరీష్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డిలను అడ్డుకోవడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. తమ భూములను కాపాడుకునేందుకు పోరాడుతున్న రైతులకు అండగా నిలవడం ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అణచివేత చర్యలకు దిగినా ప్రజలు, రైతుల పక్షాన తమ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని,పోరుసల్పుతుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.



# త్రివేణి లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం నగరం :**

స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ



ఆహారపు అలవాట్లు వాటి పర్యవసానాలు గురించి వివరిస్తూ పిల్లలు అంతా కూడా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని మనం తీసుకునే కూరగాయలు కానీ పండ్లు గాని ఒకటికి రెండుసార్లు కడిగి వాడుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ఇంటి భోజనాన్ని తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు అలాగే పిల్లలు ఇకనుంచి జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటామని అందుబాటులో ఉండే పండ్లు కూరగాయలు, ఆకుకూరలు వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజ్వార్ గ్రామంలో విషాదం, బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే. - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)

నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుయ్యాల వెంకట్ రెడ్డి మరణం తెలిసి, మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండలం బి ఆర్ ఎస్ మాజీ జేడ్ పి టి సి అరవింద్ కుమార్, బిజ్వార్ బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, బి ఆర్ ఎస్ యువ నాయకులు శివారెడ్డి, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటన బి ఆర్ ఎస్ పార్టీలో విషాదాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

# మాజీ ఎంపీపీ పై దాడి చేసిన బీజేపీ నాయకులను అరెస్ట్ చేయాలి;

## బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ :

( అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఏప్రిల్,07)



నారాయణ పేట జిల్లా కృష్ణా మండలం,చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్పపై అదే గ్రామ బీజేపీ నాయకులు దాడి చేసి హత్యా యత్నం చేసిన బీజేపీ నాయకులపై 307 (బిఎన్ఎస్) సెక్షన్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప గారిపై అకారణంగా దాడి చేసి చంపే ప్రయత్నం హత్యా యత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాల్సిన స్థానిక ఎస్సై రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితులకు కొమ్ము కాయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఘటన జరిగి పది రోజులు గడుస్తున్నా నిందితులపై 307 సెక్షన్ ఎందుకు నమోదు చేయలేదో ఎస్సై సమాధానం చెప్పాలన్నారు.రాజకీయ లబ్ది కోసం పార్లమెంటులో మాట్లాడే స్థానిక ఎంపీ డీకే అరుణ ఇప్పుడెందుకు నోరు మెదపడం లేదో చెప్పాలన్నారు.తక్షణమే హత్యాయత్నం కింద నిందితులను అరెస్టు చేయకుంటే జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ముున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07:

మంచిర్యాల నగరపాలక సంస్థ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. మంచిర్యాల శుభ్రత, ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత



కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిష్టాత్మక చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వినియోగించుకుని, డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు, నాయకులకు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనులు నిర్వహించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు డ్రైనేజీలు శుభ్రపరచడం, వీధి దీపాల మరమ్మత్తులు, రోడ్ల మరమ్మత్తులు, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇండ్లలోకి నీళ్లు రాకుండా తగిన జాగ్రత్త తీసుకోవడం జరుగుతుందన్నారు. డివిజన్ ప్రజలు ఇంటిలోని చెత్తను మున్సిపల్ చెత్త సేకరణ సిబ్బందికి మాత్రమే అందజేసి, ప్రజలందరూ సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వార్డు అధికారి, స్థానిక కార్పొరేటర్ ఇరగదిండ్ల రవి, కార్పొరేటర్లు ఎంబడి కుమారస్వామి, కర్రె శ్రీనివాస్, అగ్గు సాగర్, అమృత రాజకుమార్, 26వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొత్త రమేష్, నాయకులు కొండ్ర లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# కమ్మర్లపల్లి గ్రామంలో విషాదం

## నీటి తొట్టిలో పడి బాలిక మృతి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 07:

నీటి తొట్టిలో పడి బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కమ్మర్లపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గవ్వల పద్మ రవి లకు ఇద్దరు ఆడపిల్లలు రవి జీవనోపాధి కోసం ముంబాయిలో పని చేస్తున్నాడు. తల్లి పద్మ ఇద్దరి కూతుళ్ళ తో కమ్మర్లపల్లె గ్రామంలో జీవనం కొనసాగిస్తుంది. ఈరోజు ఉదయం అరుణ్ తేజ ఆడుకుంటూ పోయి ఇంటి ముందు ఉన్న నీటి సంపులో పడిపోయింది. కొద్ది సమయం తర్వాత తల్లి స్నానం కోసం నీళ్లు తోడడానికి సంపు దగ్గరికి వెళ్ళగా అరుణ్ తేజ సంపులో శవమై కనిపించడంతో తల్లి బోరున విలపించింది. కమ్మర్లపల్లి గ్రామం చిన్నారి మృతితో శోకసముద్రంగా మారింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

## పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష, వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకొని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ, కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచి, బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, అడిషనల్ డిసిపి (అడ్మిన్) కె శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీఐ లు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# బీసీ డిమాండ్ల సాధనకై 24 గంటల నిరవధిక దీక్ష

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్లను పరిష్కరించడంలో వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కు లో 24 గంటలు నిరవధిక దీక్ష నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి న్యూ ఇండియా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జేవి రాజు, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దంపేట శంకర్, తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నెన్నెల నరసయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర గౌడ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై, దీక్షలో పాల్గొన్న వారికి పూలమాల వేసి, దీక్షను ప్రారంభించారు. అనంతరం బిసి నేతలు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా దేశంలో, రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికి దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి, అదేవిధంగా రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు బీసీల ఏ ఒక్క డిమాండ్లను పరిష్కరించిన పాపాన పోలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగానే బీసీ సామాజిక రక్షణ భద్రతకై బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలు అమలు చేయాలని, రాష్ట్రంలో ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, బిసి యాక్ట్ ఏర్పాటు చేయాలని, ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్న హామీని అమలు చేయాలని, ఎంబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు, న్యాయవాది కర్రె లచ్చన్న, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, కొత్తకొండ రమేష్, మంచెర్ల సదానందం, చంద్రగిరి చంద్రమౌళి, కీర్తి శెట్టిపల్లి గట్టయ్య లు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక హరీష్ రావు ని నిర్బంధించడం అప్రజా స్వామీకం

## ప్రజా ప్రభుత్వాన్ని భూ బకాసుర ప్రభుత్వంగా మార్చిన రేవంత్ రెడ్డి

## ప్రభుత్వ ముసుగులో ప్రజల ఆస్తులను దండుకుంటున్న రేవంత్ రెడ్డి ముఠా పాలెం

## మాజీ మంత్రి హరీష్ రావు ప్రజల పక్షాన పోరాడితే అక్రమ అరెస్టులా!

## హరీష్ రావు అరెస్టును చిన్న కోడూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాదు భూ దందాల ప్రభుత్వం



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 07:

ప్రజాస్వామ్య పాలనలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని అరెస్టు చేయడాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు.చిన్నకోడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజాకంటక ప్రభుత్వంగా మార్చాడని ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ యదేచ్ఛగా ప్రజల ఆస్తులను అమ్ముతున్నాడని మండిపడ్డారు.ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హరీష్ రావు పైన అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధించి గొంతు నొక్కాలని చూస్తున్నారని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న హరీష్ రావునినిర్బంధాలు కేసులు నిలువరించలేవని అన్నారు.తెలంగాణ ప్రజలకు రైతులకు అనుకూలంగా నూతనంగా మార్కెట్లు ఏర్పాట్లు చేయాల్సి ఉండగా రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించకుండా మార్కెట్ భూములను చెరువుకుంటలా సికం భూములను కబ్జాలు చేస్తూ అమ్ముకోవడం అత్యంత దారుణమని ఇలాంటి భూ బకాసుర ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని ఇక చూడబోమని అది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే మొదటిది చివరిదని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు, కీసరి పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, కాల్వ ఏల్లయ్య, పంపరి కనకయ్య, రాజశేఖర్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

## ఐక్యంగా ముందుకు వెళ్తేనే అభివృద్ధి

## జక్కాపూర్ కాంగ్రెస్ కు కేరాఫ్

## గ్రామాల్లో ప్రజల చూపు కాంగ్రెస్ వైపు

## రైతుల మేలుకోసం శ్రామిస్తా

## నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

నేడు నారాయణరావుపేట మండలంలోని, జక్కాపూర్ గ్రామంలో గౌడ కుల సంఘం వారు ఏర్పాటు చేసిన మర్యాదపూర్వక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ వారికి శాలువ కప్పి సాదరంగా ఆహ్వానం పలికిన డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మొదటగా గౌడ కులస్తులు ఎల్లమ్మ గుడిలో పూజ చేయించి,శాలువతో సత్కారాన్ని చేశారు.ఈ మద్యే వారు నిర్మించిన గౌడ పంక్షన్ హాల్ ను చూయించి,అన్ని వివరాలు వారికి తెలిపారు.అనంతరం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేసిన మోసర్ల ప్రియాంక – భూమి రెడ్డి పిలుపు మేరకు వారి ఇంటికి వెళ్లి వారికిశుభాకాంక్షలుతెలియజేశారు.అక్కడి నుండి ఇదే మండలానికి చెందిన గోపులపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కూరటి రాజయ్య, కూరటి చెంద్రం ఆధ్వర్యంలో స్థానిక రైతులతో, ప్రజలతో వారి సమస్యల పట్ల ఏర్పాటు చేసిన ముఖ ముఖి కార్యక్రమంలో వారు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ జక్కపూర్ గ్రామానికి ఎప్పుడు పిలిస్తే అప్పుడు రావడానికి సిద్ధంగా ఉంటానని, మొదటి నుండి ఈ గ్రామంలో వారికున్న అనుబంధాన్ని తెలిపారు.నేడు కూడా గ్రామానికి చెందిన గౌడ్ కులస్తుల పిలుపులో భాగంగా వచ్చానని, త్వరలోనే వారందరు స్వచ్ఛందంగా తమతో కలిసి నడుస్తూ ప్రభుత్వం నుండి పని చేయించుకునేందుకు సిద్ధం అవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, జక్కపూర్ గ్రామంలో దాదాపు 61 ఇందిరమ్మ ఇండ్లను మన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేసి చరిత్ర సృష్టించామని అన్నారు.అయితే లబ్ధిదారులు ఎంత త్వరగా ఇండ్లను పూర్తి చేస్తే అదే తరహాలో డబ్బులు బ్యాంక్ లో పడుతున్నాయని, కాబట్టి త్వరగా పూర్తి చేసేందుకు కంకణ బద్ధులై ఉండాలన్నారు.ఇంకా గ్రామానికి సంబంధించిన అర్హులకు కూడా ఈ నెల లోపలే దాదాపు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పిస్తామన్నారు.అనంతరం గోపులపూర్ గ్రామంలో మాట్లాడుతూఈ ప్రాంత ప్రజలు ఎప్పుడు సాగు నీటి కాలువల గురించే అడగడం పట్ల వారికి ఎంత తీవ్రమైన ఆవేదన ఉందొ అర్థం అయినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో అత్యంత కీలకమైన మంత్రిత్వశాఖ చేతిలో పెట్టుకొని కూడా ఈ ప్రాంతానికి కలువలు నిర్మించకపోవడం పట్ల హరీష్ రావు సిగ్గుపడాలని అన్నారు. గెలిచిన ఎమ్మెల్యే హైదరాబాద్ లో తిరుగుతుంటే తను మాత్రం నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉండి, ప్రజల సమస్యలు వింటూ సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి కాలువల విషయాన్ని తీసుకపోయి, వీలైనంత త్వరగా పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటాని అన్నారు. బిఆర్ఎస్



నాయకులను పక్కకు పెట్టి స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు పెద్ద మనసుతో అక్కునచేర్చుకోగలరని, అందుకు మరింత రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి వారు తోడ్పడుతారని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ కలిమొద్దీన్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, సీనియర్ నాయకులు బుచెల్లి రవి,ఎఎంసి వైస్ చైర్మన్ వంశీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఎఎంసి డైరెక్టర్ అశోక్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాట్ల రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బింగి యాదగిరి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కూరటి రాజయ్య, తీగల భాస్కర్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దాసరి ఉమ, మైనారిటీ మండల అధ్యక్షుడు ఇబ్రహీం,సీనియర్ నాయకులు పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య ,గోపులపూర్ గ్రామ అధ్యక్షులు కూరటి చెంద్రం, వార్డ్ మెంబర్ శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, కోల ఎల్లం గౌడ్, ఉపధ్యక్షుడు తీగల రమేష్, తీగల వెంకటయ్య, నిమ్మల దేవయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శోభా యాత్ర కరపత్రాలు విడుదల



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)

మరికల్,: అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని నిర్వహించే శోభా యాత్రకు సంబంధించిన కరపత్రాలను స్థానిక కమ్యూనిటీ హాల్ దగ్గర మరికల్ గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గూప నర్సిములు విడుదల చేశారు.అనంతరం మాట్లాడిన గూప చెన్నయ్య, గూప నర్సిములు,ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం వరకు శోభా యాత్ర జరుగుతుందని తెలిపారు. మండలంలోని అఖిల పక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సీమ నర్సింహా, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మాజీ ఉపసర్పంచ్ సీమ శివకుమార్, నాయకులు సీమ బాలకృష్ణ, సీమ మాసన్న, సీమ శ్రీనివాసులు, సీమ దొరపల్లి కథలప్ప, సీమ ఆనంద్, సీమ కథలప్ప, గూప బాలప్ప, గూప వెంకటేష్, సీమ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని రక్షించిన క్షేత్రస్థాయి అధికారి సాయి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)



నారాయణపేట జిల్లాలో గురిముల్లా సత్యమ్మ (భర్త: గోపాల్ రెడ్డి) అనే వృద్ధురాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్సై ఆమెను సురక్షితంగా ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఆర్డీఓ వృద్ధురాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయి సమాచారం అందించారు. అనంతరం ఆర్డీఓ ఆదేశాల మేరకు వృద్ధురాలిని వయోవృద్ధుల ఆశ్రమంలో తాత్కాలికంగా చేర్పించడం జరిగింది. వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసినందున, ఆయనను పిలిపించి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రులను చూసుకోవాలని సూచిస్తూ, అవసరమైతే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హెచ్చరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడుతూ, "అనాధగా లేదా సహాయం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తాము" అని తెలిపారు.

# రాకొండ గ్రామంలో విషాదం; బాధ్యత కుటుంబానికి,సర్పంచ్ ఆర్థిక సహాయం ;

- గ్రామ సర్పంచ్, గాదం పుల్లయ్య;





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)

మరికల్ మండలం రాకొండ గ్రామంలో, విషాదం నెలకొంది, గ్రామానికి చెందిన బాలచందర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గాదం పెద్ద పుల్లయ్య, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సర్పంచ్ గాదం పెద్ద పుల్లయ్య చేతుల మీదుగా 5,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదం పుల్లప్ప మరియు బి ఆర్ ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి,మల్లేష్,నరహరి, మొగిలయ్య, సత్యన్న, రాఘవేందర్ రెడ్డి,కుమార్,వెంకట్రములు,రాములు,ఆంజనేయులు సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# విద్యార్థులకు పండ్లు వాటర్ బాటిల్ పంపిణి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,07)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మండల కాంగ్రెస్ నాయకులు వై. పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, వాటర్ బాటల్ పంపిణీ చేయడం జరిగింది. నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో వాటర్ బాటిల్లు అరటిపండ్లను మండలం లోని 700 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోయిల్ కొండ మండల పార్టీ అధ్యక్షులు జి. రవీందర్, ఎస్ ఐ తిరుపాజీ, కోయిల్ కొండ సర్పంచ్ సుజాత ఆనంద్, మల్లాపూర్ సర్పంచ్ శ్రీశైలం, చిన్న లింగల్ చెడ్ సర్పంచ్ ప్రవీణ్, దమయపల్లి సర్పంచ్ రవి, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, రామస్వామి, యూనుస్ ఆలీ, నాగరాజు, రాజేందర్ రెడ్డి, జాయిద్, అబు, మైబు, పూజారి వడెన్న, రహేమాన్, హసన్, టైలర్ బాలు, చాన్, నర్సింహా, అడ్డు, అల్మాస్, సమీర్, శ్యాంసుందర్ గౌడ్, రాజునాయక్, సోను తదితరులు పాల్గొన్నారు..

# పక్కాగా ముఖ నిర్ధారణ ప్రక్రియ...

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



మెదక్ /కొల్చారం ఏప్రిల్ 07(అక్షర కలం):-

జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పట్టణం ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు ,రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ఫ్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆన్లైన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో 5 కే రన్

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కే రన్ కార్యక్రమం మెడికల్ కాలేజీ నుండి ఐ బి వరకు కొనసాగింది . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా మాత్రమే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సాధారణంగా 40-50 ఏళ్ల తర్వాతే ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుందని, కానీ ప్రస్తుత యువత ముందుగానే ఆరోగ్యంపై దృష్టి సారించడం శుభపరిణామమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం వైద్యులు సరైన జీవనశైలిపై మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లుగా, సమతుల్య ఆహారం, వ్యాయామం, పరిశుభ్రత, మానసిక ప్రశాంతత ఆరోగ్యానికి ప్రధాన అంశాలు. యువత ఈ అంశాలను పాటించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు . ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. శాస్త్రసమ్మత జీవనశైలిని అనుసరించడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రోజువారీ జీవితంలో ఒత్తిడి, చిరాకు వంటి సమస్యలను తగ్గించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. యువత ఆరోగ్య పరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, డీఎస్పీ సత్తయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మెడికల్ విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07:

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్ఎంఓలు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకం చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, జిల్లాలోని భీమారం, కన్నేపల్లి మండల కేంద్రాలలో ప్రజల సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూరు పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్స్ రే, ఫోటోథెరపి సేవలు అందిస్తున్నామని, నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో సమగ్ర ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం తయారు చేసుకోవాలని, 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించడం జరుగుతోందని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను గుర్తించడము, మొబైల్ ఎక్రే ద్వారా మారుమూల గ్రామాలలో పరీక్షలు చేయడం, జాతీయ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భవతుల నమోదు, ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు లేకుండా సాధారణ ప్రసవాలపైన ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. 100 శాతం టీకాలు ఇప్పించడం, అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం, డయాబెటిస్, బిపి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందని, హోమియోపతి, ఆయుర్వేదం లాంటి ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ అమర్, డాక్టర్ రమ్య, వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955